ప్రైమరీతోనా..? లేక హైస్కూల్ నుంచా..?

- ఏ తరగతులను ప్రారంభించాలనే విషయంలో తర్జనభర్జన
- తెలంగాణ పబ్లిక్ స్కూళ్లపై విద్యాశాఖ కసరత్తు
- డిజైన్లు ఖరారుచేసిన అధికారులు

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయతలపెట్టిన ఇంటర్నేషనల్ స్కూళ్లను ప్రాథమిక స్థాయి నుంచి ప్రారంభించాలా? లేక హైస్కూల్ నుంచి ప్రారంభించాలా? అన్నది విద్యాశాఖ తేల్చలేకపోతున్నది. ప్రీ ప్రైమరీ నుంచి ప్రారంభించాలన్న వాదనలున్నాయి. మొత్తం మీద ఏ స్థాయి నుంచి ప్రారంభిస్తే బాగుంటుందన్న చర్చలు సాగిస్తున్నది. రాష్ట్రంలో మండలానికొక ఇంటర్నేషనల్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచింది. తాజా అంచనాల ప్రకారం రాష్ట్రంలో 632 మండలాలు ఉండగా, అంతటా ఏర్పాటు చేయాల్సి ఉన్నది. ఇటీవల ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో వీటికి 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్'గా పేరు ఖరారు చేసింది. ప్రస్తుతానికి పైలట్ పద్ధతిలో ఈ స్కూళ్లను ఏర్పాటుచేసేందుకు బడ్జెట్‌లో రూ. 500 కోట్లను కేటాయించింది. వీటి ఏర్పాటుకు ఎంత స్థలం అవసరమవుతుంది? భూమి గుర్తింపు వంటి అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఇక ఈ భవనాల డిజైన్లు ఇటీవలే అధికారులు రూపొందించి, సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదానికి పంపించారు. ప్రభుత్వ ఆమోదం తర్వాత దశల వారీగా ఈ స్కూళ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఏది ఏమైనా వీటిని పూర్తిస్థాయిలో అందుబాటులో తీసుకొచ్చేందుకు కొంత సమయం పడుతుందని అధికారవర్గాలు వెల్లడించాయి.

బుద్ధిమాంద్యం, ఆటిజం పిల్లలకు ప్రత్యేక టీచర్లు

- తొలిసారిగా నియమించనున్న తెలంగాణ ప్రభుత్వం
- నిరుడు 1,523 పోస్టులను మంజూరుచేసిన కేసీఆర్ సర్కారు
- వీటిల్లో 1,016 టీచర్ల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో బుద్ధిమాంద్యం, ఆటిజం వంటి వైకల్యంతో బాధపడుతున్న విద్యార్థుల విద్యా బోధనకు ప్రత్యేకంగా స్పెషల్ టీచర్లు రాబోతున్నారు. ప్రత్యేకంగా శిక్షణ పొందిన వీరిని ప్రభుత్వం డీఎస్సీ ద్వారా రెగ్యులర్ పోస్టుల్లో నియమించనున్నది. తాజాగా 1,016 స్పెషల్ టీచర్ పోస్టుల భర్తీకి మంగళవారం ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. దీంతో రాష్ట్రంలో తొలిసారిగా స్పెషల్ టీచర్లను నియమించనున్నారు. సమగ్రశిక్ష సర్వే ప్రకారం రాష్ట్రంలో మొత్తం 78 వేల మంది బుద్ధిమాంద్యం పిల్లలున్నారు. వీరికి సమగ్రశిక్ష ద్వారా కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించిన ఇన్‌క్లూజివ్ రిసోర్స్‌పర్సన్స్ (ఐఈఆర్పీ) విద్యాబోధన చేస్తున్నారు. కాగా, ప్రాథమిక స్థాయిలో ప్రతి 15 మంది విద్యార్థులు, మాధ్యమిక విద్యలో ప్రతి 20 మందికి ఒక టీచర్ చొప్పున స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ఉండాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వీరికి ప్రత్యేకంగా శిక్షణపొందిన స్పెషల్ బీఈడీ టీచర్లను నియమించాలని తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ సర్కారు కొత్తగా 1,523 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులను మంజూరు చేసింది. వీటిలో ఎస్జీటీ 796 పోస్టులుండగా, మరో 727 స్కూల్ అసిస్టెంట్ పోస్టులున్నాయి. వీటి భర్తీకి కేసీఆర్ ప్రభుత్వం చొరవ తీసుకోగా, అప్పటికే ఎన్నికల నోటిఫికేషన్ జారీతో వీలుపడలేదు. అయితే, ప్రస్తుత సర్కారు 1,016 పోస్టుల భర్తీకి తాజాగా ఆమోదం తెలిపింది.

తెరపైకి రెగ్యులరైజేషన్ డిమాండ్

స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల రెగ్యులరైజేషన్ డిమాండ్ తెరపైకి వచ్చింది. ఇప్పటికే భవిత సెంటర్లల్లో పనిచేస్తున్న తమను క్రమబద్ధీకరించి ఆయా పోస్టులను నింపాలని తెలంగాణ ఐఈఆర్పీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, గౌరవాధ్యక్షుడు బోయ శ్రీనివాస్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ ద్వారా నింపడమంటే అరకొర వేతనంతో 20 ఏండ్లుగా పనిచేస్తున్న తమ శ్రమంతా బూడిదలో పోసిన పన్నీరవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ లెక్చరర్ల తరహాలో తమను క్రమబద్ధీకరించాలని, లేదంటే ఏఎన్ఎంల తరహాలో వెయిటేజీ మార్కులివ్వాలని కోరారు. ఇదే అంశంపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించామని.. తమకు న్యాయం చేస్తామని సీఎం హామీనిచ్చారని తెలిపారు. ప్రభుత్వం తమను క్రమబద్ధీకరించకుంటే వేలాది మందితో చలో సచివాలయానికి పిలుపునిచ్చి ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

నేటి నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఒక రోజు ఫస్టియర్, మరో రోజు సెకండియర్ పరీక్షలు జరుగుతాయి. బుధవారం ఫస్టియర్ విద్యార్థులకు రెండో భాష పేపర్-1, గురువారం సెకండియర్ విద్యార్థులకు రెండో భాష పేపర్-2కు పరీక్ష ఉంటుంది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయి. పరీక్షల ఆందోళనతో బాధపడే విద్యార్థులు టోల్‌ఫ్రీ నంబర్లు 1800-914416 లేదా 040-24655027, 14416(టెలిమానస్)ను సంప్రదించాలని బోర్డు సూచించింది.

మార్చి 11 నుంచి సీయూఈటీ-పీజీ ఎగ్జామ్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): సెంట్రల్ యూనివర్సిటీల్లోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సీయూఈటీ-పీజీ పరీక్షలను మార్చి 11 నుంచి 28 వరకు నిర్వహించనున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఒక ప్రకటలో తెలిపింది. ఈ పరీక్షలకు 4,62,589 మంది విద్యార్థులు హాజరవుతారని వెల్లడించింది. మొత్తం 153 సబ్జెక్టులుండగా, ఒక విద్యార్థి ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉన్నది. దీంతో ఇప్పటివరకు 7,68,389 దరఖాస్తులొచ్చాయి.

హెచ్‌సీయూలో ట్రాన్స్‌జెండర్ల రక్షణకు ప్రత్యేక పాలసీ

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): లింగమార్పిడి విద్యార్థులకు రక్షణ కల్పించేందుకు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (హెచ్‌సీయూ) కీలక నిర్ణయం తీసుకొన్నది. ట్రాన్స్‌జెండర్లపై వివక్ష, విద్వేషపు చర్యలను నిరోధించేందుకు ప్రత్యేకంగా ట్రాన్స్‌జెండర్ పాలసీని రూపొందించాలని నిర్ణయించింది. 2024-25 విద్యాసంవత్సరానికి మే 31లోపు ఈ పాలసీని రూపొందించే బాధ్యతలను ట్రాన్స్‌జెండర్ కమిటీకి అప్పగించింది. ఇటీవలే వర్సిటీ క్యాంపస్‌లోని అబ్బాయిల హాస్టల్లో ట్రాన్స్‌జెండర్ విద్యార్థుల దుస్తులను కొంత మంది తగులబెట్టిన ఘటన వెలుగులోకి వచ్చింది. దీనిపై విద్యార్థులు వర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ వివక్షను వర్సిటీ ఖండిస్తున్నదని రిజిస్ట్రార్ డాక్టర్ దేవేశ్ నిగమ్ ఒక ప్రకటనలో తెలిపారు. వివక్ష, వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించే వ్యవస్థను ఏర్పాటుచేస్తామని, ఇందుకు ఒక కమిటీని నియమిస్తామని వెల్లడించారు.

సీట్ల కేటాయింపు తర్వాతే తనిఖీలు చేపట్టాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): ఇంజినీరింగ్ కాలేజీలకు కొత్త సీట్లు కేటాయించిన తర్వాతే తనిఖీలు చేపట్టాలని తెలంగాణ స్కూల్స్ అండ్ టెక్నికల్ కాలేజీ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్‌కుమార్ కోరారు. ఫ్యాకల్టీ లేకుండా పలు కాలేజీలు నడుస్తున్నాయని పేర్కొన్నారు. దీంతో కొత్త సీట్లకు ఫ్యాకల్టీ ఉన్నారా? లేరా అనే అంశంపై దృష్టిసారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వైద్యవిద్యార్థుల ఆత్మహత్యలపై అధ్యయనం

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): దేశవ్యాప్తంగా వైద్యవిద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్న నేపథ్యంలో నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) స్పందించింది. మెడికోల మానసిక ఆరోగ్యం, ఆత్మహత్యలపై అధ్యయనం చేసేందుకు జాతీయ స్థాయిలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్‌లో సైకియాట్రీ విభాగం ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ బీఎం సురేశ్ అధ్యక్షతన 15 మంది సభ్యులతో కూడిన బృందాన్ని నియమించింది. మే 31 నాటికి అధ్యయన నివేదికను అందించాలని ఎన్ఎంసీ సూచించింది. వీరు వైద్యవిద్యార్థుల మానసిక ఆరోగ్య పరిస్థితి, ఆత్మహత్యలపై అధ్యయనం చేయనున్నది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా మెడికోల ఆత్మహత్యలు నమోదైన కాలేజీలకు వెళ్లి వివరాలు సేకరించనున్నది.

రేపు హార్టికల్చర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సర్టిఫికెట్ల పరిశీలన

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): ఇరవై రెండు హార్టికల్చర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఈ నెల 29న సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని మంగళవారం టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఇందుకు సంబంధించిన అభ్యర్థుల ఎంపిక జాబితాలను టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు సెక్రటరీ నవీన్ నికోలస్ తెలిపారు. ఈ ఉద్యోగాల భర్తీకి 2022లో నోటిఫికేషన్ విడుదల చేసి, నిరుడు జూన్ 17న రాత పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే.

మార్చి 19న డాక్ అదాలత్

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): తపాలా విభాగంలో వివాదాల పరిష్కారానికి మార్చి 19న రాష్ట్ర స్థాయి డాక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర పోస్టల్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 8లోపు పోస్టల్ విభాగంలో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ పోస్టల్ ప్రధాన కార్యాలయానికి లేఖ అందజేయాలని పేర్కొన్నారు.

గొర్రెకు పాలిచ్చిన ఆవు

గోమాత.. ఓ గొర్రెపిల్లకూ మాత అయ్యింది. తన జాతి భేదాన్ని మరిచి.. గొర్రెపిల్లకు పాలిచ్చి ఆకలి తీర్చుతున్నది. ఈ అరుదైన ఘటన జోగుళాంబ గద్వాల జిల్లాలో మంగళవారం వెలుగు చూసింది. అలంపూర్ నియోజకవర్గంలోని చండూరు గ్రామ శివారులోని ఓ రైతు వ్యవసాయ క్షేత్రంలో పెరుగుతున్న గొర్రెపిల్ల తల్లి ఇటీవల మరణించింది. దీంతో ఆ గొర్రెపిల్ల అక్కడే ఉన్న ఆవుల మందలోని ఓ ఆవు పాలకు అలవాటు పడింది. తరచూ ఆకలి తీర్చుకోవడానికి ఆవు చెంతకు చేరి పాలు తాగుతున్నది. ఆవు కూడా ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా గొర్రెపిల్లకు పాలిచ్చి కడుపునింపుతున్నది. -వనపర్తి

శ్రీశైలంలో అమెరికా భక్తుడి భూరి విరాళం

బంగారు, వెండి సామగ్రి, ఆభరణాలు అందజేత

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): శ్రీశైలం మల్లన్నకు అమెరికాకు చెందిన ఓ భక్తుడు మంగళవారం భూరి విరాళం సమర్పించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన అమెరికా భక్తుడు కొత్తపల్లి సునీల్‌దత్ బంగారు, వెండి సామగ్రి, ఆభరణాలను ఆలయానికి అందజేశారు. 28.3 గ్రాములున్న 2 బంగారు బాషికాలు, 5 గ్రాముల బంగారు కంకణం, 1.25 కిలోల వెండి పళ్లెం, 865 గ్రాముల వెండి శక్తి ఆయుధం, 550 గ్రాముల వెండి నాగహారతి, 290 గ్రాముల కుక్కుట ధ్వజం,750 గ్రాముల ఐదు వెండి గిన్నెలు, 920 గ్రాముల గంధాక్షత గిన్నె, 190 గ్రాముల కమండలాన్ని, 300 గ్రాముల పెద్ద కమండలాన్ని కొత్తపల్లి సునీల్‌దత్ కుటుంబం అందజేసింది. నంద్యాల జిల్లా పగిడాలకు చెందిన కౌలూరి సింధూర కూడా 810, 350 గ్రాముల చొప్పున 2 వెండి పళ్లాలు, 615 గ్రాములున్న 3 వెండి చెంబులను ఆలయానికి అందజేశారు. అనంతరం దాతలకు దేవస్థానం అధికారులు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందజేసి సత్కరించారు. రెండురోజుల క్రితం చెన్నైకి చెందిన భక్తురాలు కోనేరు విమలాదేవి స్వామివారికి 343 గ్రాముల బంగారు పళ్లెం అందజేశారు.

నేడు టీఎస్ లాసెట్ నోటిఫికేషన్ విడుదల

- 1 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- ఓయూ అధికారుల ఏర్పాట్లు పూర్తి

లాసెట్, పీజీ లాసెట్ షెడ్యూల్ వివరాలిలా

ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ	01-03-2024
దరఖాస్తులకు తుది గడువు	15-04-2024
దరఖాస్తుల సవరణ	20-05-2024 నుంచి 25-05-2024
హాల్‌టికెట్ల డౌన్‌లోడింగ్	30-05-2024
పరీక్షాతేదీ	03-06-2024
ప్రాథమిక కీ విడుదల	06-06-2024
కీపై అభ్యంతరాల స్వీకరణ	07-06-2024

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ) : లా, పీజీలాసెట్ నోటిఫికేషన్ బుధవారం విడుదల కానున్నది. ఈ నెల 1 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 15 వరకు, ఆలస్య రుసుముతో మే 25 వరకు దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించారు. లాసెట్‌కు దరఖాస్తు చేసేవారు రూ.900, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు రూ.600, పీజీలాసెట్ (ఎల్ఎల్ఎం)కు రూ.1,100, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు రూ. 900 దరఖాస్తు ఫీజుగా చెల్లించాలని కన్వీనర్ విజయలక్ష్మీ తెలిపారు.

టీజీవో కొత్త కార్యవర్గానికి టీఎన్జీవోల సన్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): నూతనంగా ఎన్నికైన తెలంగాణ గెజిటెడ్ అధికారుల (టీజీవో) కేంద్ర సంఘం కార్యవర్గాన్ని టీఎన్జీవో నేతలు మంగళవారం ఘనంగా సన్మానించారు. టీజీవో అధ్యక్షుడిగా ఏలూరి శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శిగా ఎనుగల సత్యనారాయణ ఇటీవలే ఎన్నికైన విషయం తెలిసిందే. దాంతో టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కోశాధికారి రామినేని శ్రీనివాస్‌రావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎండీ ముజీబ్ హుస్సేని తదితరులు నూతన కార్యవర్గాన్ని శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేట్ అధ్యక్షుడు శ్యామ్, కోశాధికారి ఉపేందర్‌రెడ్డి, సలహాదారులు రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC CINEMAS శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC CINEMAS సంగీత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC CINEMAS ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

RASADA ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.30,10.30PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 2.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.05,10.30PM
PVR ఇనిఆర్బిమాల్ - మాదాపూర్ 11.00,11.00
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి 10.10,7.50,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 11.05,8.00PM
PVR సిఐతిర్ - ఎర్రమంజిల్ 11.00,11.00PM
PVR సిఐఖిర్ - మూసారంబాగ్ 11.45,11.00PM
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 2.00PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.20,7.50PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.20,10.30
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 7.40PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 4.30PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 4.30PM
Cinepolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 12.00,10.40PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,7.00PM
Cinepolis సుధ - శాలిబండ 4.25PM
మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్ 7.50PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 4.50PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 4.50PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.40PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.40PM
- అమీర్‌పేట్ 1.45,7.40,10.20

AMB గచ్చిబౌలి 10.30,1.30,7.30,10.20
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.10,10.40PM
INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజిగిరి 5.00,10.30PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 2.00PM
INOX సత్యనెక్లెస్ మాల్ - కూడిగూడ 2.20,7.50PM
INOX అశోక - వై.జంక్షన్ 1.45,7.30PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 7.30PM
MOVIETIME స్క్రీమాల్ - సనత్‌నగర్ 4.00PM
AMB ఎఎంఆర్ 70 ఎ/సి- మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.00,5.30PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.15,10.35PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 7.40PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 7.30,10.30PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.15,7.25PM
శివగంగ - బిల్‌సుఖ్‌నగర్ 2.15,9.30PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.30,10.30PM
సినీమూర్త్ - ఆర్.సి.పురం 4.35,10.30PM
ఏషియన్ రాధిక - కాప్రా 4.15,10.25PM
జెపి - చందానగర్ 10.50,1.30,7.30
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.35,7.35PM
షా కాంప్లెక్స్ - చింతల్ 2.30,9.30PM
జెపిఆర్ - కూకట్‌పల్లి 4.15,10.30PM

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 2.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ ముకుంద - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సరళ థియేటర్ జిల్లా
రాధిక ఎ/సి - వరంగల్
సిఐఖిర్ ఎస్2 సినిమా - వరంగల్
అమృత ఎ/సి - హన్మకొండ
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
SVC సూర్య కమల - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
MRR అశ్విని ఎ/సి - తొర్రూర్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
ఎబికె మూవీ మ్యాక్స్ - చేర్యాల
హర్ష కళామందిర్ - నెర్కొండ
మెహర్‌రంగ ఎ/సి - ఏనుగల్
లక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
భద్రం జిల్లా
SVC శ్రీతిరుమల - ఖమ్మం
బాలాజీ ఎ/సి- సత్తుపల్లి
వెంకటేశ్వర ఎ/సి- పాల్వంచ
SVC పూర్ణ ఎ/సి- కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
వాసవి 70 ఎ/సి - వైరా
శ్రీదుర్గ ఎ/సి- బోనకల్
సాయిబాలాజీ -నేలకొండపల్లి
లక్ష్మీసినీప్లెక్స్ - కల్లూరు
వెంకటరమణ - తల్లాడ
కరీంనగర్ జిల్లా
మమత ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తాఖిలశ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ 70 ఎ/సి - సిరిసిల్ల
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
యశ్వంత్ శ్రీనివాస - మంతాని
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
శ్రీరాజరాజేశ్వర - వేములవాడ
వికెఎం ఎ/సి - హుస్నాబాద్
రాజశ్రీ సినిమాస్ - రాయల్
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
రామకృష్ణ - యెల్లారెడ్డిపేట్
శ్రీనివాస - రాజారాంపల్లి
వెంకటేశ్వర ఎ/సి - కోదాడ
చంద్ర ఎ/సి - ధర్మపురి
నిజామాబాద్ జిల్లా
SVC విజయ - నిజామాబాద్
రీతా ఉపిఫ్లుప్రసాద్ - నిజామాబాద్
సిఐతిర్ వేణు - నిజామాబాద్
సిఐతిర్ సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
సుందర్‌షన్ ఎ/సి - భీమ్‌గల్
వెంకటేశ్వర ఎ/సి - పిట్లం
వెంకటేశ్వర ఎ/సి - దర్పల్లి
మహబూబాబాద్ జిల్లా
ఎఎచ్ తిరుమల కాంప్లెక్స్- మహబూబాబాద్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీరామ 70 ఎ/సి - వనపర్తి
SVC మంత్రిప్లెక్స్- గద్వాల్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వర ఎ/సి - కొత్తకోట
అశోక 70 ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర ఎ/సి - పెబ్బేర్
శ్రీనివాస ఎ/సి - కడ్తాల్
విసయాంబ - ముక్తిపాడు
సల్లూంత జిల్లా
SVC సదరాజ్ ఎ/సి - నల్గొండ
వెంకటేశ్వర ఎ/సి - మిర్యాలగూడ
విష్ణుతేజ సినిప్లెక్స్ - మిర్యాలగూడ
సన్న 70 ఎ/సి - సూర్యాపేట్
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
జిహెచ్‌ఆర్ ఎ/సి- కోదాడ
ఏషియన్ శ్రీనివాస కోదాడ
విష్ణురామ్ సినిమాస్- కోదాడ
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
మనోజ్ ఎ/సి - దేవరకొండ
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
లక్ష్మి 70 ఎ/సి - మాల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటరమణ - నేరేడ్‌చర్ల
సత్యనారాయణ - చండూర్
విజయలక్ష్మి - నాంపల్లి
పద్మావతిఐపి - దామచర్ల
ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి ఎ/సి - ఆదిలాబాద్
SVC జెమిని సోర్స్- మంచిర్యాల
తిరుమల 70 ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
రాఘవేంద్ర - జిన్నారం
శ్రీశ్రీనివాస - చెన్నూర్
మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ 70 ఎ/సి - మెదక్
ఏషియన్ వెంకటేశ్వర - సిద్దిపేట్
సదరాజ్ ఎ/సి - సంగారెడ్డి
ఏషియన్ మోహన్ - జహీరాబాద్
సంతోష్ 70 ఎ/సి - గజ్వేల్
సాయిదీలక్ష్మి - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక
లక్ష్మి ఎ/సి - శంకరంపేట్
రంగారెడ్డి జిల్లా
శైలజా ఎ/సి - వికారాబాద్
SVC శ్రీతిరుమల- తాండూర్
సాయిబాబా - శంకర్‌పల్లి

పెట్టుబడిదారులకు న్యాయం చేస్తా

హీరాగోల్డ్ అధినేత నౌహీరాషేక్ హామీ

నాంపల్లి కోర్టులు, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): హీరాగోల్డ్‌లో పెట్టుబడులు పెట్టివారెవరూ భయందోళన చెండాల్సిన అవసరంలేదని, వారికి న్యాయం చేస్తానని ఆ సంస్థ అధినేత నౌహీరా షేక్ హామీ ఇచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేయనున్నట్టు తెలిపారు. ఆమె బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన పిటిషన్‌పై నాంపల్లిలోని మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. తమ విచారణకు హాజరు కాలేదన్న కారణంతో ఈడీ ఈ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో మంగళవారం ఆమె కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. ఈడీ విచారణకు హాజరుకావాల్సిన రోజే తాను సుప్రీం కోర్టు విచారణ విచారణకు హాజరు కావాల్సి ఉన్నదని, అందుకే ఈడీ విచారణకు హాజరుకాలేకపోయానని తెలిపారు. నౌహీరా షేక్‌పై ప్రముఖ నిర్మాత బండ్ల గణేశ్ చేసిన ఆరోపణల్లో నిజం లేదని ఆమె తరపు న్యాయవాది చెప్పారు.

ఈ వేసవిలో స్పెషల్ రైళ్లు లేనట్టేనా!

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): దక్షిణ మధ్య రైల్వే ఈ వేసవిలో సమ్మర్ స్పెషల్ రైళ్లను నడిపించే అవకాశాలు కనిపించడం లేదు. ప్రయాణికుల